www.nagaranijam.com

PRGI/RNI NO: APTEL/2013/54450

నగరనిజం

www.nagaranijam.com

అక్షరనిజం నగరనిజం

తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

సంపుటి : 13	సంచిక :330	ఉమ్మడి రంగారెడ్డి	సంపాదకులు : ఏలె. పురుషోత్తం	17 మంగళవారం, ఫిబ్రవరి 2026	పేజీలు : 4+	₹ 3

Volume : 13	Issue : 330	Rangareddy	Editor : Yela.Purushotham	17 Tuesday , February 2026	Pages : 4 +	Price : 3/-

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో అధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు

బాసర ఫిబ్రవరి 16 (నగరనిజం న్యూస్);శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ సమీప ములో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము కోటి పార్థివలింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము మాసోత్సవము సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమములు, అధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరిగినవి. ముందుగా దీపారాధన, కలశస్థాపన, పుణ్యాహవచనము ,లక్ష్మీ గణపతి, వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య, కోటి పార్థివ లింగ సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకము , కుంకుమార్చన ,గణపతి, నవగ్రహ ,రుద్ర ,సరస్వతి హోమములు, భూదాన సంకల్ప పూజ, మరియు అన్నదానము ఘనంగా జరిగింది..సాంస్కృతిక కార్యక్రమములో భాగంగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో



పేరు ప్రఖ్యాతులు గణించిన హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ నటరాజ నృత్య డాన్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు ,నాట్య గురువులు కుమారి లక్ష్మీ హారిక దుగ్గిరాల కు ఉత్తమ ఆధ్యాత్మిక నాట్య సేవ పురస్కారం వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికనాథ శర్మ సంధ్య దంపతులు అందజేశారు. మరియు నాట్య గురువుల

శిష్యులు స్వరణి చంద్రికసంహిత ,ఓవిక శ్రీ ,అనీక్ష ,ఆశ్రిత ,గీత కురికాల ,లక్ష్మీ సాయి అనురాధ సంగెం ,నక్షత్ర ప్రత్తిపాటి ,శివాంజలి ప్రత్తిపాటి ,గౌరవరం రష్మి రెడ్డి ,నిరమయీ శ్రీ ,శ్రీ వైష్ణవి ,లేఖ్య తుంగ ,ప్రవస్థి,డి. జీవా మేగన్ ఆర్. అక్షర,వై. మేధాంశ్ రెడ్డి,వై. మహస్య తదితరులు చక్కని నృత్యాభినయంతో కళా ప్రియులను కట్టి పాడేశారు.ప్రతి నెల మూడవ ఆదివారము మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమంలో భాగంగా నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నామని ఆసక్తి గల నాట్య గురువులు తమ పిల్లల చేత నృత్య ప్రదర్శన చేయించదలచిన వారు 9948332032 సంప్రదించి తమ సంస్థ పేరు నమోదు చేసుకోవాలి వ్యవస్థాపక అధ్యక్షులు నిర్మల అంబికానాథ శర్మ తెలిపారు.

మాకు మున్సిపాలిటీలు తక్కువగా వచ్చినప్పటికీ ఓట్ల శాతం పెరిగింది

- **15 మున్సిపాలిటీల్లో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా బీజేపీ అవతరించింది.**
- **బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు**

హైదరాబాద్ ఫిబ్రవరి 16 (నగరనిజం న్యూస్): మాకు మున్సిపాలిటీలు తక్కువగా వచ్చినప్పటికీ ఓట్ల శాతం పెరిగిందని,15 + మున్సిపాలిటీల్లో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా బీజేపీ అవతరించిందని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యాలయశీలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కరీంనగర్ కార్పొరేషన్, నారాయణపేట, భైంసా మున్సిపాలిటీల్లో బీజేపీ చైర్ పర్సన్ పీఠం పదవి దక్కించుకుంది. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.భైంసాలో గత కాంగ్రెస్ హయాం నుంచే.. బీజేపీ కార్యకర్తలు, హిందూ ధార్మిక సంస్థల సభ్యులపై ఎన్నో కేసులు పెట్టారు.. అడ్వకేట్ గా నేను ఎంతో మంది బెయిల్ ఇప్పించిన. ఇంత కాలం బీజేపీ మజ్లిస్, కాంగ్రెస్ మజ్లిస్ కలిసి.. భైంసాలో బీజేపీని రానివ్వలేదు.

భైంసాలో ఎంఐఎం పార్టీ ఎన్నో ఆగడాలకు పాల్పడింది.మాకు మున్సిపాలిటీలు తక్కువగా వచ్చినప్పటికీ ఓట్ల శాతం పెరిగింది.చాలా మున్సిపాలిటీల్లో బీజేపీ సింగిల్ లార్జెస్ట్ పార్టీగా ఆధిక్యం చూపింది.ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నికల్లో బీజేపీ కీలక పాత్ర పోషించింది.గతానికి భిన్నంగా బీజేపీకి ఓట్లు, సీట్లు పెరిగాయి. 15 + మున్సిపాలిటీల్లో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా బీజేపీ అవతరించింది.ఖమ్మం, వరంగల్, కొత్తగూడం, పరకాల లాంటి చోట్ల బీజేపీ సత్తా చాటింది.చాలా చోట్ల మా ఓటు బేస్ పెరిగింది. బీఆర్ఎస్ పార్టీకి గతం కంటే 14 శాతం ఓట్లు తగ్గాయి.బీఆర్ఎస్ ఇప్పుడు కేవలం 13 మున్సిపాలిటీలకు పరిమితమైంది.అధికారంలో ఉన్న అధికార పార్టీకి కూడా మెజార్టీ సీట్లు రాలేదు. చరిత్రలో మొట్టమొదటి సారిగా కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంది.నిజామాబాద్ లో 28 చోట్ల బీజేపీ గెలిచి.. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా బీజేపీ అవతరించింది.మజ్లిస్ పార్టీ ఓటు పర్సంటేజీ.. తగ్గినా.. వారి ప్రభావం రాష్ట్రంలో పెరుగుతున్నది.నిర్మల్ లో ఒక వార్డులో ఎప్పుడూ లేనంతగా మైనార్టీ ఓట్లు పెరిగాయి. దీని మీద మాకు అనుమానం ఉన్నది. దీనిపై ఫిర్యాదు చేశాం.20 శాతం నుంచి 57 శాతానికి మైనార్టీ ఓట్లు ఎలా పెరిగాయి? బీజేపీని అడ్డుకునేందుకు కుట్రలు జరుగుతున్నాయి.ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్, కమ్యూనిస్టులు కలిసి.. బీజేపీకి మేయర్, చైర్ పర్సన్ పదవులు రానివ్వకుండా కుట్ర చేశారు.ఈ మూడు పార్టీల మధ్య ఉన్న సంబంధం ఏంటో చెప్పాలి.ఎర్రజెండా ఎక్కడా లేకున్నా.. తెలంగాణలో కాంగ్రెస్ ఎర్రజెండాకు అధికారం వచ్చేలా చేస్తున్నది.బీజేపీ ఎప్పుడూ అభివృద్ధి కోసమే పనిచేస్తుంది.. ఇప్పుడు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఆ అభివృద్ధి కనిపిస్తున్నది.ఏప్రిల్ లో ఎస్ఐఆర్ రాబోతున్నది. హైదరాబాద్ లో దొంగ ఓట్లు, బయటి ఓట్లు తీసేయబోతున్నం. బీఎల్ వోలు, ఆఫీసర్లు అప్రమత్తంగా ఉండాలి. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. ఇంటి ఓనర్లకు తెలియకుండానే ఒక్కో ఇంటిపై 60 ఓట్ల వరకు నమోదు చేస్తున్నారు. మాకు ఓటు వేసిన తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ తప్పకుండా అధికారంలోకి వస్తాం.

ప్రజాసేవకు గుర్తింపుగా సీనియర్ సిటిజన్స్ సంఘం ఆధ్వర్యంలో కళ్లెం నవజీవన్ రెడ్డికి సన్మానం

హయత్ నగర్, ఫిబ్రవరి 16 (నగర నిజం) హయత్‌నగర్ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హయత్‌నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిని సీనియర్ సిటిజన్స్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సీనియర్ సభ్యులు పాల్గొని శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు నక్క దర్శన్ గౌడ్ మాట్లాడుతూ, వారి తండ్రి స్వర్గీయ కళ్లెం పెంటా రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా కళ్లెం నవజీవన్ రెడ్డి హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్‌గా ప్రజల మద్దతుతో గెలుపొందారని తెలిపారు. డివిజన్ అభివృద్ధికి కృషి చేసి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో విశేషంగా సేవలందించారని పేర్కొన్నారు. స్వర్గీయ కళ్లెం పెంటా రెడ్డి గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించారని, హయత్‌నగర్



మాత్రమే కాకుండా పరిసర గ్రామాల్లో కూడా ఆయనకు మంచి పేరు, గౌరవం ఉందని అన్నారు. అదే సేవా భావాన్ని కొనసాగిస్తూ నవజీవన్ రెడ్డి ప్రజాసేవలో ముందుకు సాగుతున్నారని కొనియాడారు.

రాబోయే రోజుల్లో కళ్లెం నవజీవన్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని, అందుకు హయత్‌నగర్ ప్రజలు ఎల్లప్పుడూ వారి వెన్నంటే ఉంటారని తెలిపారు. అనంతరం కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ...తనను సన్మానించిన సీనియర్ సిటిజన్స్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు చూపిన ప్రేమ, ఆదరణతోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగలిగానని పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్ సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని, ప్రజల సేవే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. హయత్‌నగర్ గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం ఎప్పుడూ ముందుండి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నక్క దర్శన్ గౌడ్‌తో పాటు కార్యవర్గ సభ్యులు పర్వత మల్లారెడ్డి, టీఎన్ దాస్, బోడ బిక్షపతి, సహదేవ్, లక్ష్మయ్య, సుదం కేశవులు, కళ్లెం శంకర్ రెడ్డి, నక్క రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదానికి గురైన యువకుని వెన్నో రూ.81 వేల ఆర్థిక సహాయం

తాడేపల్లిగూడెం ఫిబ్రవరి.16(నగరనిజం న్యూస్) తాడేపల్లిగూడెం, తాళ్లమురునూరుపాడు గ్రామమునకు చెందిన సింహాద్రి వినయ్ కుమార్(20) ప్రతిభావంతుడైన పేద విద్యార్థి. అతను 10వ తరగతిలో 600కి 520 మార్కులు సాధించి, ప్రస్తుతం మెరిట్ స్కాలర్‌షిప్ తో పాలిటెక్నిక్ లో ఎలక్ట్రికల్ డిప్లొమా ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. కుటుంబ పోషణకు తండ్రి చిట్టిబాబు బీరువాల తయారీ సంస్థ లో మరియు తల్లి పేపర్ ప్లేట్స్ తయారు చేసే సంస్థలో దినసరి వేతనాలకు పని

చేస్తున్నారు.దురదృష్టవశాత్తు, ఈమధ్య వినయ్ హైదరాబాద్ వెళ్లేందుకు రైల్వే స్టేషన్‌కు ద్విచక్ర వాహనంపై (వెనుక కూర్చుని) వెళ్తున్న సమయంలో వేరొక బైక్ గుద్దుకొన్న రోడ్డు ప్రమాదంలో, తల మరియు కడుపు భాగాల్లో తీవ్రమైన గాయాలు అయ్యాయి. వెంటనే సమీపంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి, అత్యవసరంగా కడుపు కు శస్త్రచికిత్స చేశారు.అయితే, సరైన చికిత్స అందకపోవడంతో, అతని ఆరోగ్యం మరింత క్షీణించి, పక్షవాతానికి గురి అయ్యారు. పూర్తిగా కోలుకోక పోవడంతో, ప్రస్తుతం అతనిని విశాఖపట్నం లోని కింగ్ జార్జ్ ఆసుపత్రి లో చేర్పించారు. ప్రస్తుతం అక్కడ అతనికి మరో శస్త్రచికిత్స జరుగుతోంది. ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స ఉచితంగా జరుగుతున్నప్పటికీ, మందులు, పౌష్టికాహారం, ప్రయాణం, బస, తదితర ఖర్చులు కుటుంబానికి భారంగా పరిణమించాయి! ఇప్పటి వరకు బంధువులు, స్నేహితుల సహాయంతో రెండున్నర లక్షల రూపాయల వరకు ఖర్చు చేశారు. ఇకపై మరింత ఖర్చు భరించే స్థితిలో వారి కుటుంబం లేదు! ఈ పరిస్థితిలో, స్థానిక సంఘ నాయకుల ద్వారా, వినయ్ కుమార్ వైద్య చికిత్స కొనసాగింపునకు ఆర్థిక సహాయం అందించమని తండ్రి చిట్టిబాబు వెన్నో ట్రస్ట్‌ను ఆశ్రయించారు. వెన్నో ట్రస్టీలు గౌరవ దాతల సహకారంతో వినయ్ తల్లి ఈశ్వరికి 81,200 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా వెన్నో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ, ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉండి, రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతున్న పేద విద్యార్థి వినయ్ వైద్యానికి మద్దతు ఇచ్చిన గౌరవ దాతలకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. నిధి సేకరణకు విశేషంగా మద్దతు ఇచ్చిన రాజమహేంద్రవరం అర్బన్ విశ్వబ్రాహ్మణ సంఘం వారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

తూప్రాన్ మున్సిపల్ రాజకీయాల్లో భారీ మార్పు

మిగతాది 2లో

మెదక్ మున్సిపల్ పీఠం కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ

మిగతాది 3లో

ఘనంగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి కల్యాణ మహోత్సవం

- రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు పెంటా గౌడ్.

మెదక్ బ్యూరో: నగర నిజం: మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని లింగారెడ్డిపేట శివారులో దొంతి సంస్థానానికి చెందిన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లింగారెడ్డిపేట గ్రామ సర్పంచ్, రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు పెంటా గౌడ్ మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయ వేడుకను గ్రామస్థుల సహకారంతో ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.కళ్యాణ మహోత్సవంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి పట్టు వస్త్రాలు

తూప్రాన్ మున్సిపల్ చైర్మన్‌గా బొంది రజిని రవీందర్ గౌడ్ ఎన్నిక వైస్ చైర్మన్‌గా కొక్కొండ సమతా కాశిరెడ్డి

తూప్రాన్, ఫిబ్రవరి 16: తూప్రాన్ మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు ఉత్కంఠభరితంగా జరిగాయి. మున్సిపల్ చైర్మన్‌గా బొంది రజని రవీందర్ గౌడ్ ఎన్నిక కాగా, వైస్ చైర్మన్‌గా కొక్కొండ సమతా కాశిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు కలిగిన బీఆర్ఎస్ (భారత్ రాష్ట్ర సమితి) పార్టీకి చెందిన 8 మంది కౌన్సిలర్లు కీలక పాత్ర పోషించారు. అయితే, రాజకీయ పరిణామాల మధ్య వారు బీజేపీ (భారతీయ జనతా పార్టీ) అభ్యర్థికి మద్దతు తెలపడంతో ఎన్నికల ఫలితాలు ఆసక్తికరంగా మారాయి.మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ ఎన్నికల ప్రక్రియ అధికారుల పర్యవేక్షణలో ప్రశాంతంగా జరిగింది. నూతనంగా ఎన్నికైన చైర్మన్ బొంది అరుణ రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.పట్టణ ప్రజలు మరియు మద్దతుదారులు నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 63 మంది ఇన్స్‌స్పెక్టర్ల బదిలీ

హైదరాబాద్ ఫిబ్రవరి 16 (నగరనిజం న్యూస్); హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న 63మంది ఇన్స్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్ ఆదేశాలు జారీ చేశారు. ఎస్‌బిలో పనిచేస్తున్న వారిని ఎస్‌హెచ్‌ఓలుగా నియమించారు. స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తున్న రాంబాబు, రామకృష్ణ, లక్ష్మినారాయణ రెడ్డి, రుక్మిణీ, రాజగోపాల్ రెడ్డిని ఎస్‌హెచ్‌ఓలుగా నియమించారు. జూబ్లీహిల్స్ ఎస్‌హెచ్‌ఓగా పనిచేస్తున్న వెంకటేశ్వర్ రెడ్డిని ఎస్‌బికి బదిలీ చేసి, ఆయన స్థానంలో శ్రీనివాసులు రెడ్డిని నియమించారు.

తూప్రాన్ మున్సిపల్ రాజకీయాల్లో భారీ మార్పు

- బీఆర్ఎస్ ఆధిపత్యం కొనసాగినాడ

బీజేపీ మద్దతుతో ఆసక్తికర సమీకరణాలు

మెదక్ బ్యూరో : నగర నిజం: తూప్రాన్, ఫిబ్రవరి : తూప్రాన్ మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు స్థానిక రాజకీయాల్లో కీలక మార్పులకు నాంది పలికాయి. చైర్మన్‌గా భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీకి చెందిన బొంది రజని రవీందర్ గౌడ్ ఎన్నిక కాగా, వైస్ చైర్మన్‌గా కొక్కొండ సమతా కాశిరెడ్డి ఎన్నికయ్యారు. దీంతో మున్సిపల్ పాలనలో బీఆర్ఎస్ ఆధిపత్యం మరోసారి స్పష్టమైంది.మెజారిటీతో బీఆర్ఎస్ బలం కానీ కొత్త రాజకీయ సంకేతాలు మున్సిపల్ కౌన్సిల్‌లో బీఆర్ఎస్‌కు చెందిన 9 మంది కౌన్సిలర్లు కీలక పాత్ర పోషించారు. అయితే ఎన్నికల సమయంలో చోటుచేసుకున్న పరిణామాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థి మన్నె స్వామి మద్దతు తెలపడం స్థానికంగా కొత్త రాజకీయ సమీకరణాలకు సంకేతంగా మారింది.అంతర్గత విభేదాలు వ్యూహాత్మక నిర్ణయాలా?ఎన్నికల ముందు వరకు బీఆర్ఎస్‌లో ఏకగ్రీవత ఉన్నప్పటికీ, చైర్మన్ ఎన్నిక సమయంలో కొన్ని అసంతృప్తి స్వరాలు వినిపించాయి. ముఖ్యంగా కౌన్సిలర్ చెలిమెల ప్రియాంక వైఖరి రాజకీయంగా చర్చకు దారి తీసింది. చైర్మన్ ఎన్నికలో ఆమె వైఖరి భిన్నంగా ఉండగా, వైస్ చైర్మన్ ఎన్నికలో మద్దతు తెలపడం వెనుక వ్యూహాత్మక నిర్ణయం ఉందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.బీఆర్ఎస్ బీజేపీ స్థానిక సమీకరణంపై చర్చరాష్ట్ర స్థాయిలో ప్రత్యర్థులుగా ఉన్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య స్థానిక స్థాయిలో కనిపించిన ఈ సహకారం రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇది తాత్కాలిక రాజకీయ వ్యూహమా? లేక భవిష్యత్ ఎన్నికల దృష్ట్యా కొత్త మైత్రికి సంకేతమా? అన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు రాజకీయంగా ప్రభావంమున్సిపల్ కార్యాలయంలో అధికారుల పర్యవేక్షణలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. అయితే ఫలితాల తర్వాత స్థానిక రాజకీయాల్లో చర్చలు మిన్నంటాయి. భవిష్యత్‌లో కౌన్సిల్‌లో రాజకీయ సమతుల్యత ఎలా కొనసాగుతుందన్నది ఆసక్తిగా మారింది.అభివృద్ధిపై దృష్టి నాయకత్వం హామీనూతన చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, పారదర్శక పాలనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.ఈ కొత్త అధ్యాయానికి నాందిఈ ఎన్నికలతో తూప్రాన్ మున్సిపల్ రాజకీయాల్లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. బీఆర్ఎస్ తన బలం నిలబెట్టుకున్నప్పటికీ, బీజేపీ మద్దతు ద్వారా వచ్చిన రాజకీయ సంకేతాలు భవిష్యత్‌లో మరిన్ని మార్పులకు దారి తీసే అవకాశాలు కనిపిస్తున్నాయి.పట్టణ ప్రజలు నూతన నాయకత్వంపై ఆశలు పెట్టుకున్న నేపథ్యంలో అభివృద్ధి, రాజకీయ సమతుల్యతను కాపాడుకోవడం నాయకత్వానికి పెద్ద సవాల్‌గా మారింది.

చిలమన్నయ్యకు ఘనంగా శివాభిషేకం

- చెట్ల గౌరారం గ్రామంలో భక్తిశ్రద్ధలతో చిలమన్నయ్యకు శివాభిషేకం
- సర్పంచ్ చింతకింది దివ్య శ్రీహరి గౌడ్ ఆధ్వర్యంలో బోనాల సమర్పణ
- పాలకవర్గం సభ్యులు, గ్రామస్తుల భారీ పాల్గొనిక
- గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం

నెలకొల్పిన ప్రత్యేక పూజలు

మెదక్ బ్యూరో : నగర నిజం: మనహోరాబాద్: మెదక్ జిల్లా హైదరాబాద్ మండల పరిధిలోని చెట్ల గౌరారం గ్రామపంచాయతీ పరిధిలో చిలమన్నయ్య స్వామికి భక్తిశ్రద్ధలతో శివాభిషేకం మరియు బోనాల సమర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతకింది దివ్య శ్రీహరి గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లతో శివాభిషేకం చేసి, అనంతరం బోనాలను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామ ప్రజల సుఖశాంతులు, అభివృద్ధి కోసం భక్తులు మొక్కులు పెట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు మరియు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలో భక్తి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

బీరంగూడలో ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న నందారం నరసింహా గౌడ్

నగర నిజం ఫిబ్రవరి 16 సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బీరంగూడ డివిజన్ పరిధిలోని వివిధ శివాలయాలలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.లయాల్లో నిర్వహించిన కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్న ఆయన భక్తులతో కలిసి దేవాదిదేవుడైన పరమశివుని ఆశీస్సులు పొందారు. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించి ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, దేవానంద్, బోయిని బాలరాజు, ఇంద్రేశం జ్ఞానేశ్వర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక భక్తులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేశారు.మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల్లో ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించాయని నిర్వాహకులు తెలిపారు. బీరంగూడ ప్రాంతంలో శివాలయాలు భక్తులతో కళకళలాడుతూ పండుగ వాతావరణం నెలకొంది.

రామాయంపేట మున్సిపల్ చైర్మన్గా గజవాడ లావణ్య నాగరాజ్

- కార్యవర్గ కౌన్సిలర్ ల ప్రమాణ స్వీకారం

ప్రజా దర్బార్ మెదక్ జిల్లా ప్రతినిధి ఫిఫిబ్రవరి 16: రామాయంపేట గత పది సంవత్సరాలుగా బి ఆర్ఎస్ అధికారంలో రామయంపేట మున్సిపాలిటీ మరియు గ్రామపంచాయతీలు స్థానిక సంస్థలన్నీ కూడా అ అప్ర హతంగా కొనసాగాయి .మెదక్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అ అస్తగతం తర్వాత ప్రజల్లో మార్పు కాంగ్రెస్ పార్టీ అధికారం వలన పోటాపోటికి తాగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజార్టీతో విజయకేతనం ఎగరవేసింది. 12 స్థానాల్లో మూడు బి ఆర్ ఎస్ ఒకటి బీజేపీ ఎన్వి స్థానాలను కాంగ్రెస్ పార్టీ అష్టగతం చేసుకోవడంతో ఎటువంటి బయట మద్దతు గానీ ఇతర మద్దతు లేకుండా స్వయంగా చైర్మన్ పదవిని కేజిక్కించుకున్నది .13 నా జరిగిన లెక్కింపులో విజయం సాధించిన అధికార కౌన్సిలర్లు మూడు రోజులపాటు ఉండి 16న ప్రమాణ స్వీకారానికి మున్సిపల్ కార్యాలయానికి చేరుకోవడం జరిగింది మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నిక మరియు కౌన్సిలర్ రా ప్రమాణస్వీకారం తూప్రాన్ ఆర్డిఓ అధికారి నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన సభ్యులకు చైర్పర్సన్ నాయకులకు కూడా దిశా నిర్దేశం చేస్తూ సాంప్రదాయ బద్ధంగా జరగవలసిన ప్రమాణ స్వీకారం ఎన్నికలను పూర్తి చేశారు మొదట కౌన్సిలర్లను పేరుపేరునా ప్రమాణస్వీకారం చేయించారు అనంతరం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రకటించిన చైర్మన్ సభ్యులను మరియు వైస్ చైర్మన్ సభ్యులను వారి పేర్లను ప్రవేశపెట్టి ఎవరైనా వ్యతిరేకిస్తే వారు కూడా నామినేషన్ ఏవచ్చని సమయం ఇచ్చి ఎవరు రాకపోవడంతో ఏకగ్రీవంగా చైర్పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు లను నాలుగో వార్డ్ కౌన్సిలర్ బైరం స్వప్న ప్రతిపాదించగా తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ దేవుని రంజిత్ బలపరిచి చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు వైస్ చైర్మన్ గా పోచమ్మల నవనిత గణేష్ ను డాకి శ్యామల స్వామి 11వ వార్డు సభ్యులు ప్రతిపాదించగా బెజవాడ నాగరాజు ఏడవ సభ్యుడు పరచడంతో రామాయంపేట మున్సిపల్ చైర్మన్ లావణ్య నాగరాజు చైర్మన్ గా పోచమ్మల నవనీత గణేష్ వైస్ చైర్మన్గా ఎన్నికైనట్లు ప్రకటించారు.

ఇస్నాపూర్ చైర్మన్ ఎన్నికలో బిగ్ ట్విస్ట్

- ఒకే కారులో ఎమ్మెల్యేఎంపీ ఎంట్రీ
- ఎక్స్ అఫిషియో ఓట్లతో బీఆర్ఎస్ కైవసం పీఠం

నగర నిజం ఫిబ్రవరి 16 సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు:ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో చివరి నిమిషంలో రాజకీయంగా ఉత్కంఠభరిత పరిణామాలు చోటుచేసుకుని బిగ్ ట్విస్ట్ నమోదైంది. ఎక్స్ అఫిషియో ఓటు కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఒకే కారులో కలిసి రావడం స్థానిక రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రత్యర్థి పార్టీలకు చెందిన ఇద్దరు కీలక నేతలు ఒకే వాహనంలో రావడం వెనుక వ్యూహాలపై చర్చలు జోరందుకున్నాయి.ఇక ఎన్నికకు ముందు కౌన్సిలర్ల మార్పిడి పరిణామాలు ఆసక్తి రేపాయి. బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఓ కౌన్సిలర్ కాంగ్రెస్ శిబిరంలో చేరగా, కాంగ్రెస్ నుంచి గెలిచిన మరో కౌన్సిలర్ బీఆర్ఎస్ గూటికి చేరడం సమీకరణాలను తారుమారు చేసింది. స్వతంత్ర కౌన్సిలర్ల మద్దతు కూడా చివరి క్షణాల్లో మారిపోవడంతో ఇరుపార్టీల బలాబలాలు మారిపోయాయి. దీంతో ఎన్నిక చివరి వరకు ఉత్కంఠ కొనసాగింది.సంఖ్యాబలం దాదాపు సమంగా ఉన్న పరిస్థితుల్లో ఎక్స్ అఫిషియో ఓట్లు నిర్ణాయకంగా మారాయి. చివరికి ఆ ఓట్లు బీఆర్ఎస్‌కు అనుకూలంగా పడటంతో ఇస్నాపూర్ మున్సిపల్ పీఠం గులాబీ పార్టీ ఖాతాలో పడింది. రాజకీయంగా చివరి నిమిషంలో జరిగిన వ్యూహాత్మక కదలికలు ఫలించడంతో బీఆర్ఎస్ ఆధిపత్యం ప్రదర్శించింది.ఈ నేపథ్యంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీ చైర్మన్‌గా మొటె సుమలత, వైస్ చైర్మన్‌గా పట్లోల మాధవి నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకోగా, ప్రత్యర్థి శిబిరంలో తీవ్ర నిరాశ నెలకొంది.మొత్తంగా క్రాస్ ఓటింగ్, కౌన్సిలర్ల మార్పిడి, చివరి నిమిషం రాజకీయ వ్యూహాలు,ఎమ్మెల్యేఎంపీ ఒకే కారులో రావడం వంటి పరిణామాలతో ఇస్నాపూర్ చైర్మన్ ఎన్నిక రాజకీయంగా హైడ్రామాగా మారింది. ఎక్స్ అఫిషియో ఓట్లే ఫలితాన్ని తేల్చగా, బీఆర్ఎస్ వ్యూహం ఫలించి ఇస్నాపూర్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది.

మెదక్ మున్సిపల్ పీఠం కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ

- **ఎక్స్ అఫీషియో ఓటుతో చైర్మన్ పదవి దక్కించుకున్న కాంగ్రెస్**
- **మెదక్ మున్సిపల్ ను కాంగ్రెస్ కైవసం చేసుకుంది.**
- **కాంగ్రెస్ అభ్యర్థిని చైర్మన్గా ఎన్నుకున్నారు**

మెదక్ బ్యూరో నగర నిజం తేదీ 16-2-2026మెదక్ జిల్లా సోమవారం మెదక్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు జరిగాయి చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్న 14 మంది కౌన్సిలర్లతో పాటు బీఎస్పీ 1, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఎక్స్ అఫీషియో ఓటుతో చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకుంది .ముందుగా 32 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేపట్టారు తర్వాత నిర్వహించిన చైర్మన్ ఎన్నికలకు 24వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కానుగు రాధిక మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా 20వ వార్డు కౌన్సిలర్ మన్సూర్ ప్రతిపాదించారు. వారి ప్రతి పాదనను 19వ వార్డు కౌన్సిలర్ గంట సంపత్ బలపరిచారు.కాంగ్రెస్ పార్టీ తరఫున 14 మంది కౌన్సిలర్లు ఒక బీఎస్పీ కౌన్సిలర్ ఎక్స్ అఫీషియో సభ్యుడు ఎమ్మెల్యే రోహిత్ రావు చేతులెత్తి బలపరిచారు. బిజెపి సభ్యులు ఎన్నిక సమయంలో లేకపోవడంతో 30 మంది సభ్యులలో ఎమ్మెల్యే ఓటుతో కలిపి 16 ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థికి రావడంతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందినట్టుగా ఎన్నికల అధికారులు ప్రకటించారు .బిఆర్ఎస్ పార్టీ తరఫున మూడో వార్డు కౌన్సిలర్ కొట్టాల లలితను ఆ పార్టీ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు ప్రతిపాదించారు.బట్టి ఉదయకుమార్ బలపరిచారు వారికి సరిపోయిన అన్నిఓట్లు లేకపోవడంతో ముందుగా 16 ఓట్లు వచ్చిన కానుగు రాధికను మున్సిపల్ చైర్మన్గా ఎన్నికైనట్లుగా అధికారులు ప్రకటించారు. అనంతరం బి ఆర్ఎస్ కౌన్సిలర్లు సమావేశ మందిరం నుండి బయటకు వెళ్లిపోయారు. కోరం ఉన్నందున వైస్ చైర్మన్ ఎన్నికను ఎన్నికల అధికారులు చేపట్టారు వైస్ చైర్మన్ అభ్యర్థిగా దొంతి నరేష్ గౌడ్ ను అరుణార్థి వెంకటరమణ ప్రతిపాదించారు. తోడుపునూరి శివరామకృష్ణ బలపరిచారు దీంతో వైస్ చైర్మన్ గా దొంతి నరేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .నూతనంగా ఎన్నికైన చైర్మన్ కానుగురాధిక దొంతి నరేష్ గౌడ్ లను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఘనంగా సత్కరించారు.రాబోయే రోజుల్లో అనేక అభివృద్ధిని చేసి చూపుతామని ఆయన తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



మెదక్ బ్యూరో: నగర నిజం: తూప్రాన్: మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం పాలాట గ్రామంలో సోమవారం సర్పంచ్ సాయికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సాయి కుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశామన్నారు అందులో భాగంగా సుమారు మూడు లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలోసర్పంచ్ నీలం సాయికుమార్, ఉపసర్పంచ్ శ్రావణి మహేష్ , వార్డు సభ్యులు మంచి శ్రీనివాస్ ,కొత్తూరు సంతోష్, కొత్తపల్లి మధు, బ్యాగరు వెంకటేష్ , మంచి శ్రీనివాస్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సౌభ్రాతృత్వానికి నిదర్శనంగా క్రిస్మస్ ప్రేమావిందు వేడుకలు

- **ముఖ్య అతిథులు: ప్రభుత్వ ఇంచార్జ్ ఎస్ఎల్ఓసీ అల్లం ప్రభాకర్ రెడ్డి, లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు,**

ఎల్బీనగర్, ఫిబ్రవరి 16 (నగర నిజం): ఎల్బీనగర్ డివిజన్ పరిధిలోని కనిష్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ సహకారంతో క్రిస్మస్ సందర్భంగా ప్రేమావిందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. లింగోజిగూడ పాస్టర్స్ ప్రెసిడెంట్ బ్రదర్ ఆనంద్ మేడి నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా "ప్రభుత్వ ఇంచార్జ్ ఎస్ఎల్ఓసీ అల్లం ప్రభాకర్ రెడ్డి" మరియు"లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు," హాజరయ్యారు. మైనార్టీ నాయకుడు కాజా మొయినుద్దీన్, యునైటెడ్ జాక్ ప్రెసిడెంట్ బెజవాడ రవికుమార్, క్రిస్టియన్ నాయకుడు నల్లిమిల్లి మోజస్, యువ నాయకుడు బాలసుందర్రావు తదితరులు పాల్గొన్నారు. పాస్టర్లు ఏవి ప్రసాద్, సి.సి.ఓ.సి ప్రెసిడెంట్ ఏసు పాదం, జనరల్ సెక్రటరీ మాలిక్ రావు, చిగామణి వైద్య, విల్సన్, జాన్ విక్టర్, రక్షణరావు, జాన్ రమేష్, సిస్టర్ దైవకృప మరియు ఎల్బీనగర్ కాన్స్టిట్యూయెన్సీ పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ దేవానంద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ ప్రేమావిందు ప్రాధాన్యతను వివరించి శాంతి, ప్రేమ, ఐక్యత సందేశాలను విశ్వాసులకు అందించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమానికి పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ఉపాధి అవకాశాలు, యువతకు ఆర్థిక సహాయం, విద్యా ప్రోత్సాహం, సంఘాల అభివృద్ధి, నిరుద్యోగ యువతకు వాహనాల అందజేత వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యతను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు మరింత అవసరమని నాయకులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆనంద్ మేడి అందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేయగా, క్రైస్తవ విశ్వాసుల ఆనందోత్సవాల మధ్య కార్యక్రమం ముగిసింది.

శివాలయం దగ్గర అన్నప్రసాదం వితరణ

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 16 (నగరనిజం) : యాచారం మండల పరిధిలోని నక్కర్త మేడిపల్లిలో మహాశివరాత్రి సంధ్భంగా శివాలయం దగ్గర అన్న ప్రసాద వితరణ గ్రామ సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్, ఉప సర్పంచ్ దేంది మధుకర్ రెడ్డి, 10వ వార్డు సభ్యులు కలకొండ పద్మ బీరప్ప కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ముందుగా వీరన్న గుట్టపై ఉన్న పురాతన శివాలయం మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధ్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... పురాతనమైన శివాలయం తిరిగి నా ఆధ్వర్యంలో పునఃప్రారంభం కావడం ఈ జన్మకు నేను చేసుకున్న పుణ్యము అని తెలియజేస్తున్నాను. గుడి అభివృద్ధికి రాజకీయాలకతీతంగా అందరూ కలిసి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి, అన్న ప్రసాదాన్ని స్వీకరించి నందుకు సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో రైతులు సుఖ,సంతోషాలతో ఉండాలని ఏటువంటి ప్రకృతి వైపరీత్యాలు జరగకుండా ఉండాలని ప్రజల సుఖ,సంతోషాలతో ఉండాలని కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ వార్డు సభ్యులు ముచ్చర్ల మాదవి, ఏర్కలి జ్యోతి, అందుకర్ అనిల్, మక్కపల్లి మహేష్, బూరె కలమ్మా, కలకొండ పద్మ, బూరె సురేందర్, గ్రామ మాజీ సర్పంచ్ ఎరుకలి బాలరాజు గౌడ్ , మాజీ ఎంపీపీ మెటే శ్రీశైలం, ఏవీజీ ఫౌండేషన్ చైర్మన్ ఆడాల గణేష్ వరలక్ష్మి, గ్రామ పెద్దలు కర్నాటి అరుణమ్మ , విశ్రాంతి ఉపాధ్యాయులు బొగ్గుల పాపిరెడ్డి, జేఏసీ నాయకుల కలకొండ అంజయ్య, పీఆర్జీ ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరి రవీందర్ గుప్త, తదితరులు పాల్గొన్నారు.

పటాన్చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ చైర్మన్ పదవులు

- **కేసీఆర్కు బర్త్డే గిఫ్ట్**



నగర నిజం ఫిబ్రవరి 16 సంగారెడ్డి జిల్లా,పటాన్చెరు: నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీల విజయాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు బర్త్డే గిఫ్ట్గా అంది స్తున్నామని పార్టీ నాయకులు తెలిపారు. ఆర్సీ పురంలో బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు బీఆర్ఎస్కే మద్దతు ఇచ్చారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేకపోయిందని విమర్శించారు. కౌన్సిలర్లను కౌంటింగ్ కేంద్రాల నుంచి కిడ్నాప్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆరోపించారు. అవినీతి–అభివృద్ధి పోరులో అభివృద్ధే గెలిచిందన్నారు.ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఆనందంగా ఉందన్నారు. ఈ విజయానికి మార్గదర్శకత్వం వహించిన రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ నాయకత్వంలో సమన్వయంతో పనిచేసి ఈ ఫలితాలు సాధించామని చెప్పారు.అన్ని మున్సిపాలిటీలలో ఇస్నాపూర్ విజయం ప్రత్యేకమని పేర్కొంటూ, ఎన్నికల్లో అహర్నిశలు కృషి చేసిన మున్సిపాలిటీ ఇన్చార్జ్లు, సీనియర్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే విజయానికి కృషి చేసిన ప్రతి బీఆర్ఎస్ నాయకుడు, కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు.చివరగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నైతిక విజయం కాంగ్రెస్దే..

- **బీఆర్ఎస్ ,బీజేపీ అనైతిక రాజకీయాలు..**
- **బీసీ బిడ్డను ఎదగనియ్యకుండా పన్నాగాలు..**
- **మెడలు పట్టి గెంటేసినా పార్టీకి ఎంపీ రఘునందన్ మద్దతు..**
- **ఓటమితో కుంగిపోయేది లేదు..**
- **కలిసికట్టుగా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తాం**
- **పదమూడు మంది కౌన్సిలర్లను ఘనంగా సన్మానించిన నీలం..**
- **వారి పోరాటానికి, ఐకమత్యానికి అభినందనలు..**



నగర నిజం ఫిబ్రవరి 16 సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికలో నైతిక విజయం కాంగ్రెస్ పార్టీ దేనని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.సోమవారం ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికల చైర్మన్ ఎన్నిక అనంతరం ఆయన ప్రెస్ నోట్ విడుదల చేశారు.బీసీ బిడ్డ ఎదుగుదలను ఓర్చుకోలేక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు కుమ్మక్కు రాజకీయాలకు తెర లేపారని ఆరోపించారు. పొద్దున లేస్తే టీవీ ఛానల్లో బీఆర్ఎస్ పై హరీష్ రావు పై ఆరోపణలు చేసే దొర రఘునందన్ రావు మళ్ళీ ఆ దొర కాళ్ళ దగ్గర బానిసగా మరిపోయాడని విమర్శించారు.దీన్నిబట్టి ఎంపీ ఎన్నికల్లో హరీష్ రావు, రఘునందన్ రావు, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అనైతిక బంధం నేడు బట్టబయలు అయిందని తెలిపారు.ఎంపీ రఘునందన్ మెడలు పట్టి బయటకు గెంటిన పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ఎక్స్ అఫిషియో ఓటు వేయడం ఆయన మనస్సాక్షికే వదిలేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఓటమితో కలత చెంది కుంగిపోయే మనస్తత్వం తనది కాదని మళ్లీ ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం పనిచేసే కాంగ్రెస్ అభివృద్ధి కోసం కష్టపడతామని స్పష్టం చేశారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన కౌన్సిలర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఘనంగా సత్కరించారు. చైర్మన్ సీటు చేజారినంత మాత్రాన కార్యకర్తలు ఎవరు నిరుత్సాహ పడవద్దని రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉందని ప్రభుత్వ సహకారంతో ప్రజలకు కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను సాధించుకుందామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేసిన ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు..



తూప్రాన్ కేజీబీవీలో ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

● నైట్ వాచ్ ఉమెన్, అసిస్టెంట్ కుక్ పోస్టుల భర్తీకి ఫిబ్రవరి 17 నుంచి 23 వరకు దరఖాస్తులు

తూప్రాన్, ఫిబ్రవరి 16: మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (ఖ+దీఎ)లో ఖాళీగా ఉన్న నైట్ వాచ్ ఉమెన్ మరియు అసిస్టెంట్ కుక్ పోస్టుల భర్తీకి అర్హత గల మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు స్పెషల్ ఆఫీసర్ ఆర్. గౌతమి తెలిపారు.విద్యాలయంలో ప్రస్తుతం నైట్ వాచ్ ఉమెన్ 1 పోస్టు, అసిస్టెంట్ కుక్ 2 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు కనీసం 7వ తరగతి చదివి ఉండాలి. ముఖ్యంగా వంట చేసే అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.అర్హత కలిగిన అభ్యర్థులు ఫిబ్రవరి 17 నుండి 23 వరకు తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయడానికి ఈ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు.దరఖాస్తులకు సంబంధించి మరిన్ని వివరాల కోసం ఈ ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు: 9391661250, 9542662227.

విదేశీ మహిళపై అత్యాచారం.. ముగ్గురు నిందితులకు న్యాయస్థానం మరణశిక్ష

బెంగళూరు ఫిబ్రవరి 16 (నగరనిజంన్యూ స్): విదేశీ మహిళపై అత్యాచారం కేసులో కర్ణాటక కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో ముగ్గురు నిందితులకు న్యాయస్థానం మరణశిక్ష విధించింది. ప్రపంచ వారసత్వ ప్రదేశమైన హంపి సమీపంలో గతేడాది మార్చి 6న జరిగిన ఇజ్రాయెల్ మహిళపై అత్యాచారం, అమెరికన్ పర్యాటకుడి హత్య కేసులో ముగ్గురు దోషులకు కర్ణాటకలోని గంగావతి కోర్టు మరణశిక్ష విధిస్తూ తీర్పు ప్రకటించింది. ఫిబ్రవరి 6న, మొదటి అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు.. మల్లేష్ అలియాస్ హండిమాల్, సాయి, శరణప్ప అనే ముగ్గురు నిందితులను దోషులుగా నిర్ధారించింది. ఫిబ్రవరి 16న శిక్షను ప్రకటిస్తూ.. న్యాయమూర్తి సదానంద నాగప్ప నాయక్ ముగ్గురు దోషులకు మరణశిక్ష విధించారు.

రాయికల్ మున్సిపల్ చైర్మన్‌గా కట్కం రవీందర్

● తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి (వైస్ చైర్మన్)

రాయికల్ ఫిబ్రవరి 16 (నగర నిజం) నాటకీయ పరిణామాల మధ్య రాయికల్ మున్సిపాలిటీ ని భారాస చేజిక్కించుకుంది.పన్నెండు స్థానాలు గల రాయికల్ మున్సిపల్ చైర్మన్ పదవి గెలుచుకోవడానికి ఎన్నికల్లో ఏడు స్థానాలు అవసరం కాగా, రాయికల్ లో ఐదు స్థానాల్లో బిజెపి అభ్యర్థులు గెలుపు సాధించారు మూడు స్థానాల్లో భారాస మూడు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఒక స్థానం లో కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డి వర్గం అభ్యర్థి ఇండిపెండెంట్ గా విజయం సాధించారు అత్యధిక సంఖ్యలో గెలుపు సాధించిన బిజెపి పార్టీ నేతలు మున్సిపల్ చైర్మన్ గా గెలుపు అవకాశాలు ఉన్నాయని అందరూ భావించారు కానీ నాటకీయ పరిణామాల మధ్య భారాస యంయల్ సి యల్ రమణ వ్యూహం వల్ల భారాస కాంగ్రెస్ ఇండిపెండెంట్ అభ్యర్థులు ఏకం కావడంతో ఇక్కడ భారాస పార్టీ నేత లు కట్కం రవీందర్ చైర్మన్ గా , తురగసౌజన్య శ్రీధర్ రెడ్డి వైస్ చైర్మన్ పదవులను గెలుచుకున్నారు.

పటాన్‌చెరులో 3వ ధమ్మాయాత్రకు ఘన స్వాగతం

నగర నిజం ఫిబ్రవరి 16 సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా నుంచి నాగార్జునసాగర్ బుద్ధవనం వరకు నిర్వహిస్తున్న 3వ ధమ్మాయాత్రకు పటాన్ చెరులో ఘన స్వాగతం లభించింది. ఫిబ్రవరి 2న ప్రారంభమైన ఈ ధమ్మయాత్ర సుమారు 450 కిలోమీటర్ల మేర సాగుతోంది.థాయిలాండ్‌కు చెందిన భిక్షువులు, భారతీయ బౌద్ధ భిక్షువులు ఈ పవిత్ర యాత్రలో పాల్గొంటున్నారు.పటాన్‌చెరుకు చేరుకున్న యాత్రికులకు అంబేద్కర్ యువ జన సమితి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పూలమాలలతో ఆహ్వానిస్తూ "జైభీమ్" నినాదాలు, బౌద్ధ మంగళగీతాల మధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక ప్రజలు, యువజన సంఘాల ప్రతినిధులు, బౌద్ధ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఏం డి ఆర్

ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గౌతమ బుద్ధుడు బోధనలు శాంతి, అహింస, సమానత్వం, సోదరభావానికి ప్రతీకలని పేర్కొన్నారు. నేటి సమాజంలో పెరుగుతున్న అసహనం, వివక్ష, ద్వేష రాజకీయాలకు బౌద్ధ ధర్మం శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపుతుందని తెలిపారు. యువత బుద్ధుని సూత్రాలను ఆచరణలో పెట్టి సమాజ నిర్మాణంలో సానుకూల పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. యాత్ర విజయవంతంగా నాగార్జునసాగర్ బుద్ధవనం చేరుకుని దేశవ్యాప్తంగా శాంతి, ఐక్యత,సౌభ్రాతృత్వ సందేశాన్ని విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గగన్ మాలిక్, ఫ్రా సొంగసాక్ కోవిడో, రుద్రారం శంకర్, బల్వంత్, ఆదిత్య రెడ్డి, కోమరగూడెం వెంకటేష్, కృష్ణ, రాజు, విజయ్ తదితరులు, స్థానిక నాయకులు, బౌద్ధ భక్తులు, యువజన సంఘాల ప్రతినిధులు,ఏండిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా తాండూర్ మున్సిపల్ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

● మున్సిపల్ చైర్ పర్సన్‌గా పట్లోళ్ల నీరజ

బాల్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా అబ్దుల్ రజాక్ ఏకగ్రీవం

నగర నిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 16 :::వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధిలో గత 11వ తేదీ జరిగిన ఎన్నికలలో 36 వార్డులలో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గాను, 19 మంది కాంగ్రెస్ అభ్యర్థులు కౌన్సిలర్స్ గా ఎన్నికయ్యారు. 12 మంది బిఆర్ఎస్ నేతలు కౌన్సిలర్స్ గా, ముగ్గురు బిజెపి కౌన్సిలర్స్ గా, ఒకరు ఎంఐఎం కౌన్సిలర్ గా, మరొకరు స్వతంత్ర అభ్యర్థి కౌన్సిలర్ గా ఎన్నికయ్యారు. 12వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పట్లోళ్ల నీరజ బాల్‌రెడ్డి పోటీ చేసి, తన ప్రత్యర్థి పై భారీ మెజారిటీతో గెలుపొందారు. అదేవిధంగా 29వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన అబ్దుల్ రజాక్ తన ప్రత్యర్థి బిఆర్ఎస్ నేత పై విజయం సాధించారు. ఈ క్రమంలో 16వ తేదీ సోమవారం రోజు తాండూరు మున్సిపల్ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచన మేరకు మున్సిపల్ చైర్మన్ గా పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో తాండూర్ మున్సిపల్ పీఠం చైర్మన్, వైస్ చైర్మన్లుగా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లకు అభినందనలు తెలిపుతూ తాండూర్ మున్సిపల్ అభివృద్ధికి చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్ అందరూ పార్టీలకు అతీతంగా సమన్వయంతో పని చేసి పట్టణ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఎమ్మెల్యేగా తాండూర్ అభివృద్ధి కోసం నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, ప్రతినిత్యం అందరికీ అందుబాటులో ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శివాజీ శక్తి ర్యాలీని విజయవంతం చేద్దాం

నాదర్గుల్ డివిజన్ ఫిబ్రవరి 16 (నగర నిజం) బడంపేట్ సర్కిల్ చత్రపతి శివాజీ సమితి ఆధ్వర్యంలో నాదర్గుల్ డివిజన్ అధ్యక్షులు లాలం కొండల్ యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు నాదర్గుల్ లోని ముఖ్య నాయకులతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బడంపేట్ సర్కిల్ చత్రపతి శివాజీ సమితి అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నిమ్మల రవికాంత్ గౌడ్ హాజరై ఈనెల 19న చత్రపతి శివాజీ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించబోయే శివాజీ శక్తి ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తితో సమాజంలో ఐక్యత, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందాలని ఆకాంక్షించారు. రాబోయే శివాజీ శక్తి యాత్రను ఘనంగా నిర్వహించి, శివాజీ మహారాజ్ మహిమను ప్రజలకు చాటాలని పిలుపునిచ్చారు. ఈ మహా శోభాయాత్రలో భక్తులు,

యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి. నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు. ఏనుగు రామిరెడ్డి. ఏనుగు ప్రభాకర్ రెడ్డి. బిజెపి అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిలు భాస్కర్ రెడ్డి. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాలు బాయ్ లక్ష్మణ్. మర్రి అంజిరెడ్డి. ఏనుగు రాంరెడ్డి. సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్లు పెత్తుల పుల్లారెడ్డి. తోట ప్రతాపరెడ్డి. అందెల ఐలయ్య యాదవ్ . పాల్ బాయ్ అశోక్. గడ్డం ఇంద్రసేన రెడ్డి. నర్సింగ్ యాదవ్. మంత్రి శ్రీధర్. సునీల్ కుమార్. బుర్ర రమేష్ గౌడ్. నరసింహ గౌడ్. భాస్కర్. బంగారు సుమన్. శ్రీశైలం యాదవ్. అంకంగారి రాము గౌడ్. బండారి సత్యనారాయణ. ప్రణీత్ ముదిరాజ్.ప్రవీణ్. పవన్. నితిన్ రెడ్డి. చమన్ గారి శ్రీధర్ గౌడ్. రామోజీ నరసింహ చారి. తదితరులు పాల్గొన్నారు.

మేయర్‌గా ఓడించేందుకు మూడు పార్టీలు కలిసి కుట్రలు కలిశాయి

● బిజెపి మేయర్ ఉన్నదగ్గర రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోయినా వదిలేది లేదు

● బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ హెచ్చరిక

హైదరాబాద్ ఫిబ్రవరి 16 (నగరనిజం న్యూస్): ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత రాజకీయాలు పక్కన పెట్టాలని బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కరీంనగర్ ను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే ఎన్నికల బరిలోకి దిగామని అన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని, ప్రజా తీర్పును పక్కన బెట్టి కాంగ్రెస్ కుట్రలు చేసిందని విమర్శించారు. బిజెపి బలపడితే కాంగ్రెస్ భయపడుతోందని అన్నారు. కరీంనగర్ గడ్డపై బిజెపి జెండా ఎగురవేశామని, 80 ఏళ్ల కల నెరవేరిందని బండి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎన్నికల వెనుక ఎన్నో కుట్రలు కుతంత్రాలు జరిగాయని, ఎన్ని చేసినా ప్రజలు ధర్మం వైపే నిలబడ్డారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీకి మాటిచ్చా.. కరీనంనగర్ లో గెలిపించానని, కరీంనగర్ అభివృద్ధికి కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులనూ కలుస్తామని అన్నారు. బిజెపి మేయర్ ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోయినా పదిలేది లేదని హెచ్చరించారు. బిఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలన్నీ కలిసి సాధించింది ఏంటి? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో తాము గెలిచినా.. మేయర్ గా ఓడించేందుకు మూడు పార్టీలు కలిసి కుట్రలు కలిశాయని బండిసంజయ్ పేర్కొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE